R.No.M.3152 Estd. 1930.

జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.

సంపుటం 14 సంచిక 51 | శుక్రవారం 17-12-43 నెల్లూరు | వెల 0—1—6.

మంగమ్మా !

మర్యాదగా అడిగితే - మాట్లాడవా?

చూడు—

నిన్నేం చేస్తానో !

జెమినీవారి—

మంగమ్మలో-

సంఘర్షణ.



అమెరీపట్ల వోటర్ల అవిశ్వాసం

అట్లాంటిక్ చార్టర్ ఇండియాకు అన్వయింపబడు తున్నదనటం ప్రపంచం కండ్లు కప్పుటకే !

బెంగాల్ క్షామపరిస్థితులు యింకా కుదుటపడ లేదు. ఆహామీవంట వస్తున్నా, యింకా మరణాల సంఖ్య తగ్గడంలేదు. అసలు దేశం మొత్తంమీదనే ఆహారపదార్థాలు కొరత యేర్పడినపుడు విదేశాల నుంచి విరివిగా ఆహారపదార్థాలు దిగుమతి జరగ నిదే ఆహారసమస్య సంతృప్తికరంగా పరిష్కార మౌతుందని తలంచటం అవివేకమే. లండన్‌లో యునైటెడ్ ప్రెస్‌కు యిచ్చిన ప్రత్యేక ఇంటర్ వ్యూలో బెంగాల్ క్షామం 'దైవకృతమని' అమెరీ అన్నప్పటికీ తన్నివారణకు మానవ ప్రయత్నం సంతృప్తికరంగా జరగవలదా ?

కెనడావారు గోధుమలు యిస్తామని అంటే, నౌకలలో చోటులేదని నిరాకరించిన అమెరీ యిండియామంత్రిగా వుండగా, భారత ఆహారసమస్య ఎలా పరిష్కారమవుతుంది? విస్కీ, సారాయిలకు నౌకలలో చోటు దొరుకుతుందేగాని, ఆహార పదార్థాలకు అమెరీ చోటుచూపలేకపోతున్నారు. దీన్ని గురించి అమెరికాలోగూడ తీవ్రఅసంతృప్తి చెల రేగింది. న్యూయార్కులోని "పి. యం." పత్రిక అమెరీమంత్రి అలక్ష్యతను గురించిన వార్తలు వ్యాసాలకు రెండు పేజీలు ప్రత్యేకించి, భారతీయుల పట్ల సానుభూతిని ప్రకటించింది.

ఇంటిలోని పోరు

త్రను ఎన్నుకోబడ్డ బర్మింగ్‌హామ్ కాన్‌స్టిట్యూ యెన్సీలో ఏజంట్లద్వారా రప్పించుకున్న మనుషులతో జరిగినసభలోగూడ అమెరీకి పొద్దు యెదురైంది. మాటమాటకు అడ్డుప్రశ్నలు, కేకలతో సభ విఫలమైంది. "అమెరీ ఇండియా మంత్రి పదవినుండి తప్పుకోవాలి; ఆనాడుగానీ భారత క్షామం, భారత రాజకీయపరిస్థితులు చక్కబడవు" అని చాటి, అమెరీపట్ల విశ్వాసరాహిత్యాన్ని ప్రదర్శించారు. అసలు విశ్వాసరాహిత్య తీర్మానమే చేయబడింది. పోలీసులు జోక్యం కల్గించుకొని సభను ముగింపు చేయప్రయత్నించినా.

కన్ను కప్పుటకు తంత్రం

త్రైహారా సమావేశ నిర్ణయాలలో "ప్రపంచమంతటికీ స్వాతంత్ర్యం" యివ్వబడుననేది ఒకటి. దీన్ని ఆధారంగా చేసుకొని బ్రిటన్‌లో "భారత స్వాతంత్ర్యం మాటేమిటి?" అని నాటి ప్రశ్నలు బయలుదేరాయి. టెహరాన్ సమావేశంవిషయమై అమెరికన్ అధ్యక్షుడు "నేవీ గజట్" పత్రికలో ఒక ప్రకటనచేస్తూ "ప్రపంచమంతటికీఅట్లాంటిక్ సూత్రాల ప్రకారం స్వాతంత్ర్యం చేకూరును" అన్నారు.

ఈ విధంగా ఇండియాలోని బ్రిటిష్‌సామ్రాజ్య వాద పాలసీపట్ల నానాటికీ నిరసన వృద్ధి చెందుతున్నది. దీనికి విరుగుడుగా ప్రచారంచెయ్యకపోతే లాభంలేదని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు గుర్తించారు. అందువల్లనే ఇండియామంత్రి అమెరీ "అట్లాంటిక్ చార్టర్ ప్రకటించబడకముందునుంచే, భారతదేశంలో ఆ సూత్రాల నాధారం చేసుకొని బ్రిటన్ పరిపాలన సాగుతూన్నది" అని "క్రిప్సు ప్రతిపాదనలలో అట్లాంటిక్ చార్టర్ సూత్రాలన్నీ ఇమిడివున్నాయని ప్రకటించి, అట్లాంటిక్ చార్టర్ ఇండియాకు వర్తింపబడుతూనేవుంటే, ఇంకా యిండియాకు అది వర్తించాలి అని ఆందోళన చేయటం అర్థంలేనిది" అని అమెరీమంత్రి లోకం కళ్లు కప్పివేయజూచినారు.

క్రిప్సు ప్రతిపాదనలే అట్లాంటిక్ చార్టర్ అయ్యేట్లయితే యుద్ధానంతరం ప్రపంచంలో యేర్పడే నూతన వ్యవస్థ యెట్టిదో భారతీయులకు బాగా తెలుసు; దాని కొరకేనా యింతటి రక్తపాతం?

ప్రపంచంలోకెల్లా పెద్ద కార్మికసంస్థయైన బ్రిటిష్ రవాణా కార్మికుల, జనరల్ కార్మికుల సంఘము "భారత రాజకీయప్రతిష్టంభనా పరిష్కారముకు ప్రథమ సోపానంగా అమెరీ ఇండియా మంత్రిత్వమునుండి తప్పుకోవాలి" అనే తీర్మానం చేసి చర్చిల్‌కు పంపారు.

మనదేశంలో

మరొకవంక "ఏ నేరారోపణ లేకుండా పదరిపి 6 మాసములకన్న యెక్కువకాలం నిర్బంధంలో వుంచరాదు" అని ప్రకటించు విషయము కేంద్రప్రభుత్వ ఆలోచనలో వున్నట్లు వినికిడిగా వుంది. దీనికి తోడు ఇటు మన రాజధానిలో 38 మంది ఖైదీలను విడుదలచేశారు.

ఫిబ్రవరిలో మైస్రాయి కలకత్తా యూరపియన్ అసోసియేషన్‌లో వుపన్యసించబోవునపుడు రాజకీయ సమస్యలవిషయమై ఏమైనా మాట్లాడవచ్చు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వీటన్నిటికీ తోడుగా మద్రాస్‌లో దాక్టరుతుర్రు గంటి రామచంద్రరావు చిత్రపటమును ఆవిష్కరించుచూ, దాక్టర్ ఆయ్యర్ త్వరలో క్రిప్సుసూచనల లాంటి సూచనలు మళ్లీ చేయబడవచ్చునని జోస్యంచెప్పారు.

వేరొకవంక ఇండియా సర్వసేనా ఆధిపతి "ఇండియాకు జపాన్‌ప్రమాదం తప్పిపోయింది" అని ప్రకటించారు. ఇక పోతే సైనికదృష్ట్యా "బర్మాపై యెదురుదాడి" సమస్యమాత్రమేవుంది. దానికి రాజకీయప్రతిష్టంభన యిదేవిధంగా వుంటం శుభప్రదం గాదని బ్రిటిష్ రాజకీయవేత్తలు తలంచి పరిష్కారముకు పూనుకుంటారా ?

మద్రాస్ యూరపియన్ అసోసియేషన్‌లో మాట్లాడుతూ శె. నటార్ "ప్రతిష్టంభనాపరిష్కారముకు సూచనలు కాంగ్రెస్‌వైపునుంచిరావాలి" అన్నారు. ఏదైనా సూచన, ఆయన తలంచినట్లు, కాంగ్రెస్ నుంచే రావాలన్నా, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ, గాంధీజీల సమావేశముకు అవకాశం కల్పించాలి గదా; అదీగాక అన్నిపార్టీలచే త్రోసివేయబడ్డ క్రిప్సు ప్రతిపాదనలు నిరర్థకమని తేలిపోయింది. కాన ఏ దృష్ట్యా అయినా ప్రతిష్టంభన పరిష్కారం కావాలంటే బ్రిటిష్‌ప్రభుత్వమే కదలిరావాలి.

గవర్నర్ హోప్

ఇట్టిపరిస్థితులలో ప్రజాభిప్రాయమును భిన్నంగా మద్యపాననిషేధమును మద్రాస్ గవర్నరు రద్దుచేయుటం ప్రజల అసంతృప్తికి దోహదమిస్తున్నది. ఆ అసంతృప్తి యెంతటిదైనా వాల్చవచ్చు, ఇది ఇట్లుండ తంజావూరులో వుపన్యసిస్తూ "వన్నులు యింకా పెంచబడును" అని గవర్నర్ సూచించారు. "ప్రాతినిధ్యం లేనిదే పన్నులు వుండరాదు" అనుప్రాథమిక ప్రజాస్వామ్యసూత్రం ఏమైనట్లు? ఇదేనా అట్లాంటిక్ చార్టర్?

—మారాజకీయ విలేఖరి.

ఆంధ్రరాష్ట్ర యినాంరైతులసభ త్వరలోనే సమావేశం కానున్నది

స్థలము, తేది, వివరాలు గమనించవలెను.

నెల్లూరు జిల్లా జమీన్‌రైతు కార్యవర్గ సమావేశము

2-1-44 సా॥ 3 గం॥లకు వెంకటగిరిలో

పై సమావేశము 2-1-44 తేది సాయంత్రం 3 గం॥కు వెంకటగిరిలో సమావేశమై యీ క్రింది విషయములగూర్చి చర్చింతురు. కమిటీసభ్యులెల్లరు యిదే ఆహ్వానముగా భావించి తప్పక దయచేయవలెను.

చర్చనీయాంశములు.

(1) క్రొత్త యినాంచట్టప్రకారం వున్నతిలో వున్న, క్రొత్తగా నిర్మించవలసిన బలావారిముల గూర్చి ఆలోచించుట—

(2) వెంకటగిరి ఎస్టేటువారు ప్రవేశపెట్టమన్న ఫారెస్టు ఆక్టు వివరణనుగూర్చి—

(3) ఇనాంరైతుల పరిస్థితులు—

(4) ఇంకా ఇతర విషయాలు.

రావిపాటి మహానందరెడ్డి,
ప్రధాన కార్యదర్శి.

అందరిని విడుదల చేయాలి

ఆనాడే నావిడుదలకు హర్షిస్తాను

బెజవాడ గోపాలరెడ్డిగారి ప్రకటన.

వెల్లూరుజైలునుండి 11 తేది విడుదలైన గోపాలరెడ్డిగారు దేశభక్తులు విడుదలపై యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"వెల్లూరుజైలు పూర్తికాలంతో జైలునుండి గేటుదగ్గరే విడుదలయ్యాము. అసలు ఏ న్యాయంతో ఏ కారణములవల్ల జైల్లో పెట్టారో, ఏ కారణాలవల్ల విడుదలచేస్తున్నారో, ప్రభుత్వానికే తెలియును. అందరినీ కొందరిని వ్యక్తిగతంగా విడుదలచేయటం, ప్రభుత్వమునుగాని, ఇట్టి విడుదలైనవారికిగాని ఏవిధంగానూ శ్రేయస్కరంకాదు. దేశభక్తులు ఇంకా జైలులోనే వుండగా విడుదలైతే దేశభక్తులు ఇంకా జైలులో వుండగా విడుదలపొందిన మేము సంతోషించేది లేదు."

జనవరిలో

నెల్లూరు

శ్రీ వినాయక సినిమాకు

వచ్చుచున్నది

కృష్ణ ప్రేమ

Distributors :

Famous Films Circuit,

Nellore.

మా కాకినాడ యేజంటు

కాకినాడలో యువజన వైశ్యసంఘ పుస్తకాల యాధికారి అవంచ అప్పారావుగారిని మా యేజంటుగా నియమించాము. పిడి ప్రతులు వారివద్ద లభించును. —మేనేజరు.

జమీన్ రైతు
17-12-43

మిష్టర్ అమెరీ

మిష్టర్ అమెరీ!

నిన్నుమించిన రాజకీయవేత్త ఇక వుండబోడు—

ఏ నియోజకవర్గంలోనిఓటర్లు నిన్ను పార్లమెంటుకు యెన్నుకొన్నారో, ఆ ఓటర్లే బర్మింగ్‌హామ్‌లో పరాభవించినా, సరకుచేయని ధీరుడవు!

ప్రజాభిప్రాయం ప్రాణసంకటం అంటారు. ఎవరికి?

పెత్తనానికి కరుచుకు కూర్చుండాలనే స్వార్థపరులకు:

కానీ, నీవంటి సుస్థిర సామ్రాజ్యవ్యాప్తి భిలాషులకు, ప్రజాభిప్రాయంతో పనియేమి?

నీవు ప్రజాభిప్రాయాన్ని పాటించకపోయినా, నీ అభిప్రాయాన్ని చర్చిల్ పాటించుచున్నంతకాలం నీకు యే చిక్కూ వుండదు!

"ఇండియాలో బ్రిటిష్ప్రభుత్వ మవలంభించే పాలసీ అట్లాంటిక్ సూత్రముల ననుసరించియే వుంది" అన్నావు.

ఇండియాలో అవలంబించబడుతూన్న పాలసీయే అట్లాంటిక్ చార్టర్ సూత్రాలకు బునాది యగుచో, యుద్ధానంతరం ఏర్పడే నూతన వ్యవస్థ యెట్టిదో స్పష్టంగా తెలియజెప్పినావన్నమాటే!

అది కాదనగలరా?

"సామ్రాజ్య అంత్యక్రియలు జరుగుటను చూచుటకు నేను ప్రధానమంత్రి గాలేదు" అని చర్చిల్ ఏనాడో చాటినాడు.

"యూరపియన్ సామ్రాజ్యవాద వ్యవస్థ స్థిరపరచుకొనుటకు వివిధ సామ్రాజ్యదేశాలు యుద్ధం జరుపుతున్నాయి. తన హక్కులకు ప్రత్యక్ష ప్రమాదం వచ్చినపుడు, అమెరికా గూడ యుద్ధంలోదిగిందే కానీ తన మిత్రులఆశయాలను నిరసించలేదు" అని అమెరికన్ రచయిత "డెమరీబెస్" సాటర్‌డే యీవినింగ్ పత్రికలో యీనాడుగూడ చాటినాడు.

ఈవిధంగా కుండ బ్రద్దలుగొట్టినట్లు, తమతమ మనోగత భావాలను దాపరికం లేకుండా వారు చెబుతున్నారు.

వారి భాష అర్థంగాలేదని కాబోలు, "నేటి భారతచిత్రమును చూపి, అది భావి ప్రపంచ వ్యవస్థకు ప్రాతిపదిక అగు అట్లాంటిక్ చార్టర్ అనుసరించి" అని ప్రదర్శించుచున్నావునీవు. "అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న" అన్నట్లు నారందరిలోన్నా నీవే ఘనుడవు!

మీరీవిధంగా సత్యాన్ని చాటుతుండ, మమ్ము, మీ భావాలను అర్థంచేసుకోలేనివారు యింకా వుంటారా?

మరొకసారి భారతీయులందర్నీ తెలిపించిన నీ కివే జోహారులు!!

—

నెల్లూరు ముచ్చట్లు

అధికార వర్గం:—మదుపునుండి మకిలాలను విండిసినట్లు మైకా స్థానాలనుండి కొందరిని విడదీశారు. మైకా గుమాస్తా రాఘవయ్యను మరోస్థానానికిన్నీ, మృదువ్యక్తి ఇన్‌స్పెక్టరు వేణుగోపాలరావు గారిని గుమాస్తాగానున్నూ మార్చారట.

* * *

వార్తలు:—వి. ఆర్. కాలేజి, హైస్కూలు ఓల్డ్ అసోసియేషనువారి జనరల్ బాడి 19 తేది సాయంకాలం సమావేశం అవుతుందని కార్యదర్శుల ఢంకా.

....

"ముస్లింలు అవునుకొని చంపుకలించేవారి నెట్లు కాదనగలము!!!" అని ఉపన్యసించిన రాజాజీ పలుకులను హిందూ విద్యార్థిసంఘ యాజమాన్యమున 12 తేది జరిగిన సమావేశంలో ఖండించిరి.

....

సంగం యిరిగేషనుబోర్డువారు 1 తేది అధ్యక్ష ఎన్నికకు సమావేశమై కోరం (పరిమిత సంఖ్య) లేనందున తిరుగా వాయిదావేసిరి. "ప్రథమకబళంలో మక్షికపాత మ"న్నట్లు మొదటి సమావేశానికే కోరం లేదా?

....

15 తేది నెల్లూరులో కల్లంగడివద్ద యథాశక్తి పుచ్చుకొన్న ఇద్దరు హిందూ యువకులు పోట్లాడుకొని కందికట్టు శ్రీరాములు అనే యువకుణ్ణి బాకుతో చిరక పొడిచిరి. గుండెమీద బలమైన గాయం. ఆసుపత్రిలో చావు బ్రతుకుల్లో ఉన్నాడు. సంజీవి అనే వ్యక్తి పొడిచాడంటారు. హిందూమహమ్మదీయ పోట్లాటలో నేర్చుకున్న సాము గారోలు యిది?

....

శ్రీ గోపాలరెడ్డిగారు తంజావూరు జైలు గేటువద్ద రిలీజ్ వుత్తర్వు తీసుకొని తిరుచునాపల్లికిపోయి 16 తేది మధ్యాహ్నం పాసింజరులో నెల్లూరుకు వచ్చిరి. ....

బొమ్మారెడ్డి శేషురెడ్డికి 15 నుండి మరొక నెల పెరోల్ ఆయస్సు పొడిగించిరి.

....

మన్నేపల్లి హనుమంతరావుగారు పెరోల్‌పూర్తి అయి 18 తేది యెక్కుతున్నారు రఘునాథరాయలు పాలించిన తంజావూరికి.

* * *

సిమెంటుగారూ! నీ లాలూచీబేరం వెంటనే మార్చుకోకపోతే కలెక్టరు చీటా, మా కాకితాలు, ఖరాబు కావలసియుంటుంది సుమా!

సిమెంటు ఏజన్సీగూడా కో. ఆ. స్టోర్సుల పరం చేస్తేనే ప్రజలకు సుఖం.

• • •

ఉప్పు కరువు, పప్పు కరువు వచ్చిందంటే మా ఖర్మ అనుకున్నారు. అచ్చువేసే జనరల్ స్టాంపులు గూడా కరవేనా? నెల్లూర్లో 15 రోజులుగా మహా క్షామంగావుంది. పెద్దఖజానాకువచ్చి 4 రోజులయినా యింకా స్టాంపువెండర్లకు అందకుండా వుండడం క్షంతవ్యంకాదు.

• • •

నెల్లూరులో వైశ్యహాస్టలు నిర్మిస్తారనీ, లక్షరూపాయలు వసూలుచేయనున్నారనీ, అనాడే రు 5435 లు చందాలు వేశారనీ వార్త. దాదాపు ఆర్యవైశ్యులుగా వుండవచ్చు. పేరు కన్యకాపరమేశ్వరీ హాస్టలు అని వుండవచ్చు. కాని అందరికీ ప్రవేశం వుండగూడదా? అని నా గుడ్డి సలహా.

• • •

కాలేజిరమిటివారిమీద పాతవిద్యార్థిచేసిన దావాలో యీదినం 17 తేది జిల్లాజడ్జిగారు తాత్కాలిక యింజెంక్షన్ యిచ్చిరి. —విమర్శకుడు.

జమీన్‌రైతు చందా:

సంవత్సరానికి	5—0—0
అర్థ సంవత్సరానికి	2—12—0
విడి ప్రతి	0—1—6

పెళ్లిళ్ల పురాణం

: చిత్రగుప్తుడు :

కన్ఠరిదుర్గం పాప్పాసాహెబ్ అంటే లోకోత్తర పురుషుడు. నెల్లూరు గొప్పవాళ్ళలో యితడొకడు. అనగా కష్టైంపాడి సుబ్బయ్య యిత్యాది పెద్దలలో చేర్చవలసినవాడన్నమాట. ఈ కల్యాణరాముడు యీమధ్య కావలిలో క్రైస్తవ అదలేడీడాక్టరును అగ్నిసాక్షిగ మద్రాసులో వివాహమాడాడు. ఆంధ్రప్రభలోగూడ యీ లావణ్య దంపతుల ప్రతిమల కర్మదజావుంతో దర్శించాము మనమంతా. ఇది ఆదివారంనాటి సంగతనుకోండి. సోమవారం ఆ యుమాలవతియగు క్రైస్తవ దార్య, ముస్లింభర్తతో విడాకు లిచ్చింది. ఇంతా విచారించబోతే అకడేదో బడాబడా చెప్పి మోసం చేశాడు చూడబోతే అంతా బోర్డు" అన్నదట పాపమా మానవతి. ఆ నరకుడు అరెస్టుకాబడి యీదినం బెయిలు అనే అత్తవారింట కావలిలో అల్లం తింటున్నాడు. అమ్మా సౌభాగ్యవతియగు లేడీడాక్టరుగారూ! పెళ్లిఅంటే అంత సరీసుబేరమనుకున్నావా? "అరసి పేయుండగు మరి యారసి వేయంగదగు రహస్యంగత మెవ్వరున్" అన్నాడు మా శాస్త్రకారుడు—ఇంజనీయర్ అని చెప్పాడుపో పూచుదెలియని, పేరు దెలియని, ఉనికి దెలియని ఒక కొత్తవ్యక్తితో పెండ్లా? రామ! రామ!! దీనికంటే మా "ముదుకోల" చరిత్రలే వేయిరెట్లు మేలనిపిస్తున్నవే?

....

ప్రెసిడెంటు గోవిందన్నకుమార్తె దారిలోవున్న కోవూరు దాటుకొని, మనజిల్లా దాటుకొని, చిత్తూరు జిల్లాకు పాకనాటితెగలోకి బహూశా ప్రాక వచ్చునని జోస్యము, అదృష్టవంతురాలే!

—

ముఖ్య వార్తలు

కడపరైతు సంపాదకుడు రంగారెడ్డిని 16 రోజులు పెరోల్‌మీద విడుదల. కోటిరెడ్డిగారిని మరి కొందరిని అనలే విడుదలజేసిరి. మద్దూరు అన్నపూర్ణయ్యగారిని కళత్రవియోగ సందర్భమున 1 మాసం పెరోల్‌మీద.

రేషనింగ్ 6 మున్సిపాలిటీల్లో పెట్టారు. 8 చోట్ల 2 వారాల్లో పెడతారట. 46 చోట్ల ప్రయత్నాలు జరుగుతున్నవి. తక్కిన 22 చోట్ల తర్వాత— మొత్తానికి 82 మున్సిపాలిటీల్లోను 2 మాసాల్లో పూర్తికాబోతుందని గ్రబ్బుదొర మాట—

గత రాజకీయ అల్లరుల కారణంగా 1556 గ్రామాదుల్లో 90 లక్షల రూపాయలు సాముదాయిక

నాటకాలు ★★★

—చిత్రగుప్తుడు.

నెల్లూరులో:—10 తేది విప్రనారాయణ. కుల్లి బోటల్ మొత్తంమీద బాగున్నదని పామరులమాట. హృదయాలు ద్రవించలేదు, తల యూగలేదని రసికాళి అతృప్తి వచనము. సీరియస్‌నెస్ లోపించి హాస్యరసం మించిందని భక్తకోటి బెంగ. రు 321-10-0 లు లోటాభమని కంట్రాక్టరువిచారం. నాట్యకళాభిజ్ఞులు మాత్రం కస్తూరిలో పరిమళం తగ్గినా, రాజేశ్వరిలో యీశ్వరత్వం లోపించినా, నాటకం చెడలేదంటారు. అంటే "వస్త్రపంజర నిభంబైన ఆ విప్రోత్తముని మనస్సు వనితైక కన్యకరందమై పెట్రోలుకంటే పల్చనైంది"నే గదా బోటల్ అభిప్రాయం?

కుల్లూరులో:—ఆయోధ్యలో అనాడు అభిషేక భంగమైనా, కుల్లూరులో 12 తేది ముహూర్తానికి పాదుకాభిషేకం నిర్విఘ్నంగా, దిగ్విజయంగా, అమోఘంగా జరిగింది. దర్శకుడు రాజవేశ్యాది బందరా స్వరచయిత కామయ్య, హార్మోనిస్టు రాజికి సుబ్బారావు. కార్యనిర్వాహకులు గ్రామపెద్దలంతా. ఇక బాగుండకపోవడానికి అవకాశమెక్కడ? అదే రాజగోపాలరెడ్డి కవి అన్నమాట. ఇక విమర్శలకు అంతెక్కడ? స్థానం, ఒక్కొక, ఇత్యాది రాజనటులే విమర్శలకు గురౌతుండే. ఇక ముక్కు వచ్చిలారని ముద్దు కుర్రలు, ఆ గ్రామీయులు, వినోదార్థం ప్రదర్శించిన నాటకాలకా విమర్శలు? గ్రామ ఐకమత్యానికి కారణమైన యీసంఘం ముమ్మందు ఎక్కువ కరిపిపై అభ్యుదయాన్నందుగాక యిది మా యాశీర్వాదం—స్థలం చేదయ్యా అండే విను కొండి! తక్కినవి వచ్చేమాటు.

—

కిడపటి వార్తలు

16 తేది మధ్యాహ్నం కలకత్తాలో విమానదాడి హెచ్చరికమాత్రం జరిగింది. అంతమాత్రమే.

ఈశాన్య అస్సాంలో తే 13 ది అమెరికావారి విమానాశ్రయంపై విమానదాడి జరిగినట్లు, నష్టం స్వల్పమట. ఆపాటివిమానాలు 7 మనవారు ధ్వంసం చేసినారట.

జుల్మానా విధించినట్లు, అందులో 78½ లక్ష వసూలయినట్లు అమెరీమామ అంటాడు—

వెంకటగిరిలో 10 మంది జోష్మియుతాకు లిలోద కాలిచ్చి సాధారణ మానవుల్లో కలిశారట. పేర్లు కావలిస్తే వచ్చేమాటు—

కృష్ణజిల్లా రైతుసంఘ పునరుద్ధరణకు వర్కర్ల సమావేశం 19 తేది బెజవాడలో—

నాగినేని వెంకయ్యయిల్లుసోదాజాదారు, పోలీసు నిగాగూడా వెంట నంటుతున్నదని వార్త.

Dead Cheap **Dead Cheap**

Hurry Up

★

గుడ్డలకు కంట్రోలు ఆర్డరు వచ్చింది నరేసరా— డిసెంబరు ఆఖరులోగా ముద్దరలేని గుడ్డ వుండకూడదు. అదైన వుంటే పెరుక్కుంటాం అన్నది గవర్నమెంటు....

అందువల్ల

వచ్చిందే చాలునని ఎంతకంటే అంతకు తెగనమ్మేస్తున్నాము బంగారంటిగుడ్డలన్నీ. ఇకమీదట యిలాంటి అమూల్య వస్త్రాలు కళ్లచూస్తామని అచ్చెరువేస్తున్నది. అవకాశాన్ని జారవిడువక చేతిలో వున్నవరకూ కొనెయ్యండి.

రామకృష్ణమిల్సు

స్వదేశీ స్టోర్సు

ట్రంకురోడ్డు : : నెల్లూరు

1943 అక్టోబరు నెల 1 వ తేదీ నుండి ఈ క్రింది పత్రములకు వేయవలసిన మామూలు స్టాంపుడ్యూటీ రెండింతలు చేయబడినది అనగా పూర్వము ఒక రూపాయ డ్యూటీవుంటే ఇప్పుడు రెండురూపాయలు.

1. గవర్నమెంటు సెక్యూరిటీ లేక ఎక్స్చేంజిబిల్లు వగైరాలకు సంబంధించిన అగ్రిమెంటు.

2. ఆస్తిహక్కు పత్రములను డిపాజిట్ చేయుటకై చేసుకొన్న అగ్రిమెంటు లేక పరాస్తిని కుదువపెట్టు కొనేందుకై చేసుకొన్న అగ్రిమెంటు.

3. కోర్టు వ్యవహారాలలో, కోర్టు ఉత్తర్వుమీద గాకుండా పార్టీ ఇష్టానుసారంగా చేయబడిన ఆస్తి విభజన

4. కంపెనీ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్.

5. వ్రాతమూలకమైన అవార్డు (Award)

6. బాండు (Bond)

7. ఓడ యజమాని తీసికొన్న బాటమరీబాండు.

8. పూర్వము వ్రాసియిచ్చిన పత్రాన్ని రద్దుచేసే పత్రము (Instruments of cancellation) మీద.

9. విక్రయ లేక సర్టిఫికేట్ (Sale certificate)

10. విక్రయం వగైరా దస్తావేజులు.

11. కోర్టుఫీజుయాక్టుక్రింద స్టాంపు వేయవలసిన అవసరములేనట్టియు, పబ్లిక్ ఆఫీసుకు సంబంధించి నట్టియు పట్లకు నకళ్ళకు

12. కస్టమ్సు బాండు

13. డిబెంచర్ పత్రము

14. ఆస్తిమార్పులపత్రం

15. ఆనుమానం పెట్టియున్న ఆస్తికై క్రొత్తరాష్ట్రి (charge) పెట్టుటకై వ్రాసుకొనే పత్రం.

16. దానపత్రము (Gift deed)

17. పరిహారనిర్ణయపత్రము (Indemnity Bond)

18. కౌలు (Lease)

19. కంపెనీల మెమొరాండమ్ ఆఫ్ అసోసియేషన్.

20. ఆనుమానపత్రము

21. పైరు లేక పంటను తనఖాపెట్టినప్పుడు వ్రాసుకొన్న పత్రము

22. యజమానితరపున కొన్న లేక విక్రయించిన వస్తువులు లేక సెక్యూరిటీలవిషయమై ఏజెంటు తన యజమానికి పంపే చీటి లేక మెమొరాండమ్‌కు

23. పంపకము పత్రము

24. a. భాగస్థులపాలి నిర్ణయపత్రము (Partnership Deed)

b. భాగస్థులు విడిపోవునప్పుడు వ్రాసుకొనే పత్రము (Instrument of dissolution of partnership)

25. స్థిరాస్తిని అమ్ముటకై యిచ్చే పవర్-ఆఫ్ అటార్నీ.

26. ఆనుమానము పెట్టబడిన ఆస్తిని తిరిగి స్వంతదారునికిచ్చేందుకై వ్రాసుకొనబడే పత్రము

27. విడుదల పత్రము (Release Deed)

28. రెస్పాండెంటియా బాండు

29. సెక్యూరిటీ బాండు

30. సెటిల్‌మెంటు పత్రము

31. షేరు వారంటు

32. a. కంపెనీకి సంబంధించిన షేర్లను ట్రాన్సుఫర్ చేసినప్పుడు

b. డిబెంచర్లను ట్రాన్స్ఫర్ చేసినప్పుడు

33. కౌలును ట్రాన్స్ఫర్ చేసినపుడు

34. a. విల్లుద్వారా గాకుండా యితరవిధంగా ప్రకటన చేయబడిన ట్రస్టుపత్రము

b. పైవిధమైన ట్రస్టును తొలగించుకొనేందుకై వ్రాసుకొనే పత్రము.

35. గూడ్సు (సామానుల) వారంటుపత్రము

II. ఈ క్రిందిపత్రములకు ఒకటిన్నరవంతుగా స్టాంపుడ్యూటీ హెచ్చింపబడినది. అనగా పూర్వము రూపాయ ఐతే ఇప్పుడు ఒకటిన్నర రూపాయి. (క్రింద ఉదహరింపబడిన రేట్లు అమలులోనికి వచ్చినవి)

1. రూ 20 లకు మించిన అప్పు ఒప్పుదల (acknowledgment) కు 0-1-6 లు.

2. దత్తస్వీకారపత్రము....రూ 22-8-0.

3. అపీలువిల్లుకు (కోర్టులో దాఖలు చేసేందుకు గాని లేక సైన్యములోచేరేటప్పుడు వ్రాసినదానికిగాని లేక పెన్షన్ తీసికొనేనిమిత్తమై వ్రాసి యిచ్చే అపీలువిల్లుకు అన్వయించదు) ....రూ 3-0-0.

4. వీలునామాద్వారా గాకుండా మరి ఇతర విధంగా ఆస్తికి ట్రస్టీలుగా నిర్ణయించిన అధికార పత్రము—రూ 37-8-0.

5. ఓడనుగాని లేక ఓడలోని కొంత భాగాన్ని గాని బాడుగకు యిచ్చినపుడు వ్రాసుకొనే చార్టర్ పత్రము 3-0-0.

6. బాకీదారుడు అప్పులవాండ్ల (creditors) కు వ్రాసియిచ్చిన కాంపొజిషన్‌పత్రము 22-8-0.

7. విడాకులపత్రము 3-0-0.

8. అప్పులవాళ్లు తమ బాకీదారుడు వ్యాపారము కొనసాగించుకొనేందుకై సమ్మతిస్తూ వ్రాసియిచ్చిన లెటర్ 22-8-0.

9. నోటరీ పబ్లికు అనుహోదాగల ఉద్యోగస్తుడు వ్రాసినదానికిగా 2-4-0.

10. పవర్ ఆఫ్ అటార్నీ (a) మునసబు కోర్టులలో అటార్నీ అవసరమైనప్పుడు 1-2-0.

(b) ఐదుగురుకంటె హెచ్చుసంఖ్యగాని వ్యక్తులను పెక్కు కార్యముల ఒక వ్యక్తితరఫున చేయుటకై అధికారమునిచ్చే పవర్ ఆఫ్ అటార్నీకి 11-4-0

c. ఐదుగురు వ్యక్తులను మించిన్ని పదిమందికి హెచ్చుగాకుండాను పై అధికారమిచ్చిన అటార్నీ 22-8-0.

d. స్టాంపుయాక్టు షెడ్యూలులో వర్ణింపబడనట్టియు, ఇతరవిధమైనట్టియు అటార్నీకి విక్రయ దస్తావేజులకువేసే స్టాంపుడ్యూటీఅన్వయించును.

11. a. అడ్మినిస్ట్రేటర్ జనరల్ గారివద్దనుండి ట్రాన్సుఫర్ చేయబడిన ఆస్తికి సంబంధించి 22-8-0

b. ట్రస్టులోనుంచబడిన ఆస్తిట్రాన్స్ఫర్ 11-4-0

స్టాంపుడ్యూటీ హెచ్చింపు

పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి
వకీలు.

12. కంపెనీలలోని షేర్లు వగైరాలకు సంబంధించిన సర్టిఫికేటు లేక ఇతరవిధమైన దాఖలా 0-3-0

13. సామానుల డెలివరీ ఆర్డరు 0-1-6.

14. కంపెనీలోని షేర్లనిర్ణయజాబు 0-3-0.

15. ఓడలోవున్న లేక రవాణా చేయబడే ఆర్డరు 0-1-6.

ప్రోనోట్లకు, రసీదులకు స్టాంపుడ్యూటీ మారలేదు. రూ 20 లకు మించిన రశీదుకు ఎప్పటివలెనే ఒక్క అణాబిళ్ళ వేసిన చాలును.

జోషీముఠా రనింగ్ రేస్

తెనాలి తాలూకా అనంతవరం గ్రామములో గత సంవత్సరము ప్రజలు బుద్ధి చెప్పినది లగాయతు జిల్లా జోషీముఠా నాయకులు, తిరిగి సాంవత్సరీక పరాభవ మీటింగుచేయుటకు, అఖిల భారత కమిటీ మెంబరు పుచ్చలపల్లి సుందరయ్య వస్తారని నెలరోజులనుంచి హడావుడిచేశారు. నవంబర్ 22 తేదీ సాయంత్రము 3 గంటలకు మీటింగని కరపత్రములు పంచిరి. గ్రామములో ప్రజలు సుందరయ్యను ప్రశ్నలువేసి సమాధానము చెప్పించుకొనుటకు, కుతూహలురై అందరూ సిద్ధపడియుండిరి. యెవరి ప్రోద్బలంవల్లనై తేనేం 144 సెక్షన్ రావటం జోషీముఠా వీరుల ముఖవికాసమునకు కారణమైంది. సుందరయ్యగారు నోటీసు యివ్వగానే 10 నిమిషములు గ్రామాధికారి అనుమతితో జెండా యెగురవేసి ఉపన్యసించ మొదలిడెను. ప్రజలు మహాత్మా గాంధీకి జై అని కేకవేయునంతలో జాతీయఐక్యతను కోరు నాటు కమ్యూనిస్టులు ఒక్కుమ్మడి వివిధ గ్రామములనుంచి ప్రోగుచేసుకొని వచ్చిన ముఠా 100 మందితో, వారి వద్దయున్న లాఠీలతో ప్రజలమీదపడిరి. గ్రామస్థులవద్ద కర్రలుగానీ మరియే ఆయుధములుగానీ లేవు, అయినా రైతులుగదా! వారి కర్రలతో వారినే ప్రహరించి, ఊరు విడచి వెళ్లువరకు తరిమినారు. (ఒ. వి.)

" ఇండియాపై జపాను ముట్టడి దుస్సాధ్యం "
—సర్వసేనాని ఆకిన్ లెక్.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

కాశ్మీర్
అన్ని దగ్గులు, ఉబ్బసము
ఆయాసమునకు
క్షీరసముద్రం, రాజమండ్రి

ధాతుపుష్టియు, శక్తివర్ధకము
మదనమంజరి
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహం కల్గించును.
వెల ఒక్క రు 1.

రమణవిలాసిని వటిక
దారుణశక్తిని వృద్ధిచేసి, బలహీనులను, వృద్ధులను వివాహజీవితములోని సౌఖ్యమును రంజిల్ల చేయుచున్నది. ఒక్క రు. 1.
మదనమంజరిఫార్మసీ, 184 సైనాబజారు, మద్రాస్
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.
గూడూరు: షేక్ మహబూబ్ హుసేన్ & బ్రదర్సు.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు.)
పక్షవాతం, ఉద్రవాతం, వణుకు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముం సెట్ రూ. 7-0-0. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.
183 కాకర్లవారివీధి, నెల్లూరు.



శిశుయకృత్ జ్వరమునకు మందు
బిడ్డల కడుపులలో బిళ్లలను ఏ స్థితిలోనైనను నిశ్చయముగ 3 నెలలలోపల మా మందులు కుదుర్చును
వివరములకు
ఏ. వేంకటయ్యనాయుడు
గూడూరు, నెల్లూరు

అర్శ - అరి తైలం
మూలవ్యాధిని భగందరములను నిస్సందేహముగ రూపుమాపును. ఆపరేషను అవసరములేదు. వేనకువేలు యీ తైలమువారి తృప్తినొందియున్నారు. ఒకదఫా ఉపయోగించి చూడండి.
హోల్‌సేలంటు,
బి. యస్. రాజన్ అండ్ కో.,
పో. బా. 1223, మద్రాసు.

మూలవ్యాధి
మూలవ్యాధులు, భగందరాలు, నాటీలు, ఎంతకాలాన్నుంచియున్నా, ఏ పరిస్థితులలో నున్నా, ఆపరేషన్ లేకనే త్వరలో నెమ్మది చేయబడును.
డాక్టరు ధనంజయనాయుడు.
శిఖరంవారివీధి, నెల్లూరు.



శ్రీ
రామకృష్ణ ఖాదీభండార్
ట్రంకురోడ్డు * నెల్లూరు.
ఇచ్చట శుద్ధ ఖద్దరు మాత్రమే అమ్మబడును. సామాన్యప్రజ సౌకర్యార్థము ప్రస్తుతము ధరలు చాలాతగ్గించి యిచ్చుచున్నాము. కొలదికాలము మాత్రమే ఈ ప్రకారము యివ్వగలము. ఒకసారి విచారించి చూడండి.

గోబెల్సు తమ్ముల ప్రచారానికి గొడ్డలిపెట్టు

విద్యార్థి సేవకులపై కమ్యూనిస్టు కుట్రలు : ప్రజాశక్తి ప్రగల్భాలు

24-11-43 తేది ప్రజాశక్తిలో ఓ. కృష్ణమూర్తి గారు వ్రాసిన వ్యాసంలో జాతీయ విద్యార్థిసంఘ నాయకులమీద విరుచుకొని పడ్డారు. వీరు వ్రాసిన వ్రాతలు సత్యదూరము లగుటచే జవాబు వ్రాయ వలసివచ్చింది.

'గాంధీజీ వగైరాలు జైళ్ళలో వుంటుడే మంచిది' అని అన్నానని నామీద నింద. అసలు నిజంగా జరిగిందేమిటో విశదపరుస్తాను. అది చదివి నిజానిజములను మీరే అర్థంచేసుకోండి. జోషీ కమ్యూనిస్టుపార్టీ అనుచరుడు వి. యస్. శర్మ బజారులో నన్ను పిల్చి "గాంధీ విడుదలకు సంతకం పెట్టు, ఇది జాతీయవారం" అని అడిగాడు. జోషీ కమ్యూనిస్టుల బూటకం పూర్తిగా నాకు తెలుసు. కాన మోసపోకుండా ఉన్న విషయాన్ని మొగంమీద అడిగాను. "గాంధీగారిని ఏకారణం మీద మీరు విడుదల చేయమంటారు" అని అడిగాను "ఏ కారణంవల్లనైతే నేమి సంతకం పెట్టరావా? పెట్టవా" అన్నాడు. వెంటనే "మీ కమ్యూనిస్టుపార్టీవారు గాంధీగారిని తదితర నాయకులను అగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోమని (అంటే క్షమాపణకోరు కోటమే). కోరుతారు. ఉదాహరణంగా ప్రభుత్వం గాంధీగారి ఉత్తరం జిన్నాకు అందజేయని సందర్భం.

మహాజర్ల మంత్రాంగం

"గాంధీగారు అగస్టుతీర్మానాన్ని ఆమోదించటం తప్పని ఒప్పుకొని తీర్మానం ఉపసంహరించుకొని, పాకీస్తానును అంగీకరించి జిన్నాతో కల్సినట్లయితే జాతీయ ఐక్యత ఏర్పడేది."

అని గాంధీగారిని తిట్టారు. "అట్టి జోషీ అనుచరులు మీరు, గాంధీకి విడుదలకోఱకు సంతకం పెట్టిస్తున్నారంటే దాని అంతరార్థం ఏమిటో మాకు తెలియకపోలేదు". క్షమాపణ కోటుకొనేటటువంటి, దేశగౌరవాన్ని నాశనం చేసేటటువంటి, జాతీయ విద్రోహం చేసేటటువంటి "క్రొత్త గాంధీ" మాకు అక్కరలేదు. మాకు కావలసింది దేశగౌరవాన్ని నిలబెట్టేటటువంటి, క్షమాపణ గోరనటువంటి పాత గాంధీయే. మేము సంతకాలు పెట్టిన తర్వాత మీ ఆదర్శాలు అన్నింటికి వెనుబడేసి మెమొరాండం తయారు చేసి సంతకం పెట్టిన వారందరిని ఈ జోషీ దేశద్రోహ విధానాలకు బాధ్యులనుచేసే మీకుతంత్రములు నాకు తెలుసు. అందుచేత మీరుచెప్పే విధంగా మాకు జాతీయ నాయకుల విడుదల అక్కరలేదు. కారణ రహితంగా దేశనాయకులందరను వదలి పెట్టాలి. అదే గౌరవంగా బ్రతికే ప్రతి భారతీయుడు కోరాలి. క్షమాపణకోరితే వదలి పెట్టుతాము అని అన్నాడు లింలిత్గో. "జవహర్లాలుతో సంప్రదించిన తర్వాతకూడా నేను అగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకోను" అన్నాడు మహాత్ముడు. కాబట్టి సంతకాలుపెట్టితే మాత్రం ప్రభుత్వం ఒదిలి పెట్టుతుందా? వదిలిపెట్టదు. ఇది జోషీ కమ్యూనిస్టులకు తెలుసు. కాని ఒకవైపు యింతమంది అగస్టుతీర్మాన ఉపసంహారానికి సిద్ధంగా ఉన్నారు అని గాంధీగారిమీద వత్తిడి తీసికొని వచ్చేందుకు. మరొకవైపు సామ్రాజ్య చెలిమిని సార్థకపరచుకొనేందుకే ఈమహాజర్లమంత్రాంగం.

"మహాత్ముడు ఉపవాసం చేసేటప్పుడు వేలకు వేలు పల్లెగ్రామాలు, తీర్మానాలు సభలు జరిపి ఆయన జీవితమే పోవునేమో అనిదేశమంతా ఆందోళనపడినప్పుడు విడుదలచేయకపోయిన ప్రభుత్వము ఈ సంతకాలతో విడుదల చేస్తుందా? కాన మీ సంతకాల పుద్యమంలో నాకు నమ్మకం లేదు." అన్నాను.

దానికి శర్మగారు "మీవు గాంధీగారిని జైలులో వుండాలంటావు. రోతియో లేదియో అదే చెప్పుడుండి. మీకు గాంధీమీద భక్తివుంటే సంతకం పెట్టు" అన్నాడు. అప్పుడు నేను "మీకు గాంధీగారిమీదభక్తి, జాతీయ సంస్థమీదగల భక్తి నాకు తెలుసు. గాంధీగారి పేరు వినియోగించుకుంటేగాని ప్రజాసామాన్యంలో పుట్టగతులులేవు. గాంధీగారి

కామ్రేడ్ చిపుకుల ఛాలెంజి

మీద మీ మొసలి ప్రేమను యీ విధంగా చూపిస్తున్నారు. కాని మహాత్ముడు చెప్పినట్లు మీరేం చేస్తున్నారు?

1. గాంధీజీ ఖద్దరు కట్టమంటే మీరు ఖద్దరు కట్టకు అట్లు కట్టుట కార్మికులకు నష్టమంటారు. మేమో (జాతీయ విద్యార్థి సంఘ సభ్యులము) ఖద్దరు కట్టుతాం. రాటం వడుకుతాము. ఈ విధంగా ప్రచారం చేస్తాము.

2. గాంధీజీ, పాకీస్తాను నంగీకరించుట దేశద్రోహం. దేశాన్ని ముక్కలుచేయటం దేశ అనర్థకరం అని చెప్పితే పాకీస్తాను మంచిది, అంగీకరించమంటారు మీరు. కాని మేము గాంధీగారు చెప్పినట్లు పాకీస్తాను వ్యతిరేకంగా ప్రచారంచేస్తాం.

3. గాంధీజీ హిందీ నేర్చుకోమని హెచ్చరించారు. మీరు దానిని వ్యతిరేకిస్తారు.

కాని దానిని మేము ప్రాముఖ్యంగా ప్రచారం చేస్తాము.

4. గాంధీజీ చెప్పినట్లు గృహపరిశ్రమలకు నేడు భారతదేశంలో ప్రధాన స్థానం ఉండాలంటారు. మీరు దీనిని తిరస్కరిస్తారు.

5. భారతదేశమునకు యిప్పటికిప్పుడు స్వరాజ్యం కావాలంటారు గాంధీజీ. మీరు ఆ విషయ ప్రసక్తి వదిలి ప్రజాయుద్ధం అంటారు.

మీరా దేశభక్తులు? మొదటినుండీ గాంధీ భక్తులు? మీకమ్యూనిస్టుపార్టీ పుట్టుకలోనుంచి కాంగ్రెసుపై దొంగపోట్లు పొడవటమే. బొంబాయిలో అగస్టు తీర్మానాన్ని వ్యతిరేకించి మీరు కాంగ్రెసు గౌరవాన్ని దూపు మాపటానికి లోటా రాయుళ్ళలాగా ప్రవర్తించారు. కాబట్టి రాలు మీరు దయచేయండి" అన్నాను.

"వెంటనే నోరు విప్పేసుకొని కొన్ని బూతు కూతలుకూసాడు శర్మ. అమాటలు చదువుకొన్న పోదరదేశభక్తుడు అనవలసిన మాటలు కావు. ఇదిదే ప్రేలాడు కాని మరే విద్యార్థికూడ నన్ను తిట్టలేదు; సరికదా అందరు నాకష్టే మాట్లాడారు. ఛాలెంజి చేస్తున్నాను అసందాషణ సైతమూ కాలేజి చెప్పరుకూడా సాక్షి. ఆయన తదితర పెద్దవారు అందరు ఈశర్మ ప్రవర్తనను గర్హించారు.

ఏం చేస్తానో చూడు?

అప్పుడు శర్మ "నిన్నేమి చేస్తానో చూడు" అన్నాడు. ఏమి చేస్తాడులే అనుకున్నాను. కాని శర్మగారితో సంభాషణ జరిగిన వారం రోజులలో నాగతి సోదా జరిగింది. ప్రజాశక్తిలో వ్రాసిన వ్రాతం వలన నైతేనేమి, ఈ సంభాషణ సందర్భంలో, శర్మగారి ప్రతిజ్ఞ వలన నైతేనేమి నాగది సోదా జరిగింది. నేను పండమాంగ దడదని నామీద నింద. 30 మంది పోలీసులు, 2 సబ్ఇన్స్పెక్టర్లు, ఒక సర్కిలు, ఒక సి. ఐ. డి. యస్. పి. వచ్చి సోదాచేసారు. వివిధ్ధ వాఙ్మయం లేకపోవటంవల్ల, పోలీసువారు న్యాయంగా సోదాచేయుటవల్ల ఎమియున్నది కాకుండాపోయింది. ఈ జోషీ మహాదేశభక్తులు నన్ను అరెస్టు చేయించుటకు వ్రాసే "ప్రజాశక్తి" వ్రాతలు సి. ఐ. డి. యస్. పి. కి చూపించాను. అప్పుడు పోలీసువారు "మేము అమాయకులను రక్షిస్తాము" అని వెళ్లారు.

డిటెన్షన్సు-విద్యార్థుల ఐక్యత

నెల్లూరు విద్యార్థుల ఆదర్శమార్గము

రాజకీయ పాలసీలలోను, ప్రోగ్రాములలోనూ, వివిధ విద్యార్థి సంఘములకు తీవ్ర అభిప్రాయభేదాలు వుండవచ్చు. కాని అందరు విద్యార్థులకు సంబంధించిన డిటెన్షన్సు లాంటి సమస్యలను పరిష్కరించుకొనుటకు వివిధ విద్యార్థి సంఘముల మధ్య ఐక్యత కుదరదా? నెల్లూరు విద్యార్థులు, కుదుర్చుకున్నారు. దాని వివరాలు:

డిటెన్షన్సు విషయమై సాగించవలసిన ఆందోళనా కార్యక్రమంలో, "సమ్మె" అను అస్త్రము ప్రయోగించటం విషయంలో భేదాభిప్రాయాలొచ్చినాయి. ఈ విషయంలో హిందూ విద్యార్థి సంఘము, జాతీయ విద్యార్థి సంఘములు కలసి యీక్రింది "కనీస కార్యాచరణ పాలసీ"ని ప్రవేశపెట్టినాయి. చాలా సేపు చర్చ జరిగిన పిమ్మట, కమ్యూనిస్టు విద్యార్థి సంఘము గూడాదాన్ని అంగీకరించింది.

(1) సభలు, సమావేశాలు, మహజర్లు, రాయబారాలు, యాత్రలు వగైరా కార్యక్రమమంతా జరిగి నప్పటికీ డిటెన్షన్సు రద్దుగానిచో, డిటెన్షన్సు రద్దుపరచుకోటానికి విద్యార్థులు "సమ్మె" అనే ఆయుధమును ప్రయోగించవలసిన అవసరం రావచ్చు. దానికి యిప్పటి నుంచీ విద్యార్థులను తయారుచేయుటకు అన్ని సంఘములు ప్రచారం సాగించాలి.

(2) విద్యార్థి సంఘములలో బాధ్యతగల వారెవ్వరూ "సమ్మె"కు ప్రతికూలంగా ప్రచారం చేయరాదు.

(3) రాయబారములు వగైరాకార్యక్రమమంతా విఫలమైనచో, కడపటి ఆయుధంగా సమ్మెచేయు విషయమై విద్యార్థి సామాన్యం బ్యాలట్ దూపకంగా నిర్ణయం చేస్తుంది. దానికి బద్ధులై అన్ని సంఘములు పనిచేయాలి.

(4) రాయబారాలువిఫలమైన మరుసటి వర్కింగ్ దినమున బ్యాలట్ జరపాలి. ఈ మధ్యరోజులలో మాత్రమే విద్యార్థి సంఘములలో బాధ్యతగల వారికి ప్రచారస్వాతంత్ర్యం వుంటుంది. అంతవరకు సమ్మెకు అనుకూల వాతావరణమును వారు సృష్టించాలి. దీనికి విరుద్ధంగా వ్యవహరించుకొనే వారిపై, వారికి సంబంధించిన సంఘం "క్రమ శిక్షణచర్య" తీసుకోవాలి.

(5) ఈ కార్యక్రమంమీద పనిచేయుటకు, అన్ని సంఘములకు సమాన ప్రాతినిధ్యంగల డిటెన్షన్ ప్రతికూల కార్యక్రమం నిర్వహించే సంఘం ఏర్పడింది.

—యం. లక్ష్మణరావు.

~ ప్రథమ గోదావరిజిల్లా ~
జాతీయ విద్యార్థి మహాసభ
జనవరి నెలలో రాజోలులో
అధ్యక్షులు : తుమ్మలగుంటి శివమూర్తి
(ఎం. ఎ. బి. యల్)
ప్రారంభకులు : కె. యల్. సింహా
(అమృతబజారు పత్రికా సంపాదకులు)
ప్రతి 20 మంది సభ్యులకు ఒక ప్రతినిధి
—ఆహ్వాన సంఘం.

నెల్లూరు డి. ము. కోర్టులో
S.C.S 817/42
1. శిద్దనపు సిద్ధిరెడ్డి వగైరాలు - వాదులు
Vs
T. M. వెంకటాచలంశెట్టి - ప్రతివాది
ప్రతివాదికి నోటీసు—
యీ నెంబరుగల దావాల వెంకటేశ ప్రతివాది దావాదేవి తాలూకు వుండుకున్న వారికి చేసియున్న పైదావా ప్రతివాదికి నోటీసు నిమిత్తమై 22-12-43 తేదీకి వాయిదావేసి యున్నారు. సదరు విషయమై ప్రతివాదికేవిధమయిన ఆక్షేపణలున్న యెడల సదరు వాయిదానాడు హాజరయి తెలుపుకోవలయును. లేని యెడల ప్రతివాది పరోక్షములో తీర్మానించబడునని యిందువలన తెలియ జేయడమయినది.
గొంట్లా శ్రీరాములుశెట్టి, బి. ఎ. బి. యల్,
వాది అడ్వొకేటు.

పల్లథాపురం

తెనాలి తాలూకా పల్లథాపురం గ్రామంలో నవంబర్ నెలలో "శ్రీ రంగా హిందీవిద్యాలయం" స్థాపించబడి గ్రామయువకులకు హిందీ నేర్పబడుచున్నది. అధ్యాపకులుగా సాహిత్య విశారద శ్రీ బొబ్బ సత్యనారాయణ రావుగారు పనిచేయు చున్నారు.

—ఓ. వి.

మీ ఆరోగ్యానికి గ్యారంటీ.
శక్తిమయి
(రిజిష్టర్డు)
అన్నివిధాల బలహీన వ్యాధులకు అమోఘ ఔషధము. అతిమూత్రం, శుక్లనష్టము, స్వప్నస్ఖలనం, మూలం, నరములబలహీనత, మందాగ్నికం, మేహవ్యాధులు, శ్రీ పురుష సమస్త వ్యాధులకు దివ్యౌషధము. వేసి వాడండి.
శక్తిమయి 20 రోజులకు 3 రు. 40 రోజులకు 5 రూ. వి. పి. చార్జి 12 అణాలు. కేటలాగు ఉచితము.
గమనిక :—మీరు ఏ వ్యాధివున్నా వివరాలు వ్రాయండి ఉచిత సలహా యివ్వబడును.
సూరజ్ ఫార్మసీ,
వాషర్‌మెన్‌పేట : : మద్రాసు.
నెల్లూరు ఏజంట్లు : జి. ఎల్. స్వామి & కో.,
168, దండువారివీధి, నెల్లూరు.

సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములు
దివ్యసుధ:—
గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు.
దివ్యామృతము :—
శిశ్న నొప్పులు మొదలగు వ్యాధులకు.
జ్వరసుధ :—
సమస్త జ్వరములకు.
అజీర్ణసుధ :—
సమస్త అజీర్ణ వ్యాధులకు.
సురా కస్తూరి వటి :—
బాలుర జ్వరము మొదలగు వానికి.
N. B. ఇవిగాక ఇంకను మావద్ద 250 రకముల మందులు, మా వైద్యగ్రంథములు కలవు. వ్రాయుడు.
డాక్టర్
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి.

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అన్నాళ్ళనుండి వున్నను విముక్తుల జేయును. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 5-0-0.
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

సినీమా ప్రపంచం ***

మంగమ్మ

మంగమ్మ చక్కని పైరుపిట్ట. ఆమెకు పావురాలంటే ప్రాణం. ఒకనాడు తన పెంపుడు పావురం ఎగిరిపోయి రాజోద్యానవనానికి చేరుతుంది. మంగమ్మ దానిని వెంటబడి రాజభవనానికి రాగా యువరాజు యీమెనుచూచి ప్రేమించమంటాడు. మంగమ్మ యిష్టపడక చాకచక్యంతో తప్పించుకుంటుంది.

యువరాజు పోకిరి. ఏట్లాగైన ఆమెను చేపట్ట లని ప్రయత్నంలో అతనికి అవమానం జరగగా తీవ్రకోపంతో నేను నిన్ను పెళ్లిచేసుకొని ఏకాంతంగ సంసార సుఖం లేకుండ వాసం చేయిస్తానని శపథం చేస్తాడు. నేనే నీకు భార్యనైతే నీకు తెలియకుండ నీవల్ల కొడుకుని కని వానిచేత కొరడా దెబ్బలు తినిపిస్తానని ప్రతి ప్రతిజ్ఞ చేస్తుంది మంగమ్మ.

చివరికి మంగమ్మ బలవంతంగ రాజాజ్ఞను మీరక యువరాజును పెళ్లిచేసికొని ప్రతిజ్ఞ ప్రకారం సంసారసుఖానికి దూరమై వుంటుంది.

మంగమ్మ తండ్రి సహాయంతో బొమ్మరివాళ్లతో చేరి మారువేషంతో మంగమ్మ నాట్యకత్తెగవుండి యువరాజును మోహబద్ధుని చేసుకొని పుత్రునిపొంది తన శపథాన్ని నెరవేర్చుకుంటుంది. అదీ కథ. కథ చిన్నదైనా చాలా పొడిగించారు. తమిళదేశంలో చిత్రం బాగా ప్రజాదరణ పొంది మెప్పించింది. తెలుగుదేశంలో లోకోభిన్నరుచి అన్నట్లు ఎంతవరకు రాణించి రక్తికట్టుతుందో చూడాలి. చిత్రం మట్టుకు బాగా Pay చేస్తుంది. కృష్ణన్, మధురం హాస్యం. వసుంధర అభినయం, రంజని రాజకీవి, అంత గొప్పగా లేకపోయినా గుర్తులో మెల్ల అనిపించింది. చిత్రతలో దాన్ని అనుకరణ అయినా బాగుంది. కళ, ఫోటోగ్రఫీ, సౌండు బాగానేవుంది.

సంభాషణలు పరవాలేదు, శేఖర్, రామనాథన్ మేధస్సులతో జెమినీ స్టూడియో ఉత్తమ చిత్రాలను తయారుచేస్తుందని వారలు ఉపజ్ఞను చూపిస్తారని ఆశిస్తున్నాం.

మంగమ్మ శపథం పాతదైనా కొత్త చిత్రం. ఒక్కసారి చూడండి.

చెంచులక్ష్మి

అనాదిగా అహోబిలం హైందవులకు పుణ్యక్షేత్రం. ఇక్కడే పురాణపురుషుడు నరసింహస్వామి చెంచులక్ష్మితో వేంచేసి భక్తులకు తన దర్శనాన్ని యిస్తారు. ఈ నరసింహాడు సామాన్య మానవ స్వభావంతో ఒక చెంచెతెంచుపడుచును ప్రేమించి, లాలించి వంచించి తనప్రక్కకు లాక్కొని తన ప్రణయ లీలల్ని చూపెట్టాడు. ఈ లీలల్ని మన పల్లెప్రాంతాలలో యీనాటికీ చెంచునాటకం అంటూ ఆడ్తుంటారు. "చెట్టులెక్కగలవా, నరహరి పుట్టలెక్కగలవా, చెట్టులెక్కగలనే భామా, పుట్టలెక్కగలనే" అనే యీ జానపద సమ్మోహనగీతాన్ని యీనాటికీ మనం పల్లెప్రాంతాలలో వింటుంటాం. ఈ కథావస్తువునే ప్రాతిపదికగ తీసుకొని తమిళవారు టాకీసువారు యీ చిత్రాన్ని నిర్మాణం చేస్తున్నారు. సౌందర్యరమ్య ప్రాంతాలలో నడిచిన ప్రణయగాథకావడంచేత దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రకృతి భౌతికస్వరూప ప్రతిబింబాలు—కష్టంమీద తీసుకోబడ్డాయి. కొండల్లో, లోయల్లో, జలపాతాల్లో, దిబ్బడివిలో కెమెరా గుండె నిబ్బరంతోపోయి తనకు కావలసిన సామగ్రిని సంపాదించుకోవాలని వచ్చింది. తెలుగు చిత్రాలలో యిల్లాంటి కథావస్తువును యింతవరకూ ఎవ్వరూ సెల్యూలాయిడ్ మీదికి తీసుకురావడానికి ప్రయత్నం చకపోవడంచేత కొండజాతుల ఆచారవ్యవహారాల్ని, జీవిత సాంప్రదాయాల్ని కళావిలసితంగా చూపెట్ట డానికి చిత్ర నిర్మాతలు వ్యయప్రయాసలకులోనుగా వలసివచ్చింది. పౌరాణిక చిత్రమంటూ పుక్కిటి పురాణ పోకడలు పోకుండాకాలాన్ననుసరించి ఆధునిక ట్రీట్‌మెంటును కల్గియుండే చిత్రమని చెప్పడానికి చిత్ర నిర్మాతలు గర్వపడుతున్నారు. వివిధ పాత్రల ఆహార్యంలోగూడా ఒక ప్రత్యేక కళాప్రమాణాన్ని చూపెట్టడానికి ప్రయత్నం జరిగింది. కథా సంవిధానం, మాటలు, పాటలువ్రాసిన సముద్రాల వారు కథా వస్తువునునసరించి తమ కలాన్ని ఒక నూతన పంథాలో నడుపుతున్నారు. నాగయ్య, నారాయణరావు, కమలాకోట్నీస్, ఋష్యేంద్రమణి, లంక సత్యం మొదలయిన సుప్రసిద్ధ తారాగణం యీ చిత్రంలో పాల్గొంటూంది. తమిళనాడులో సరిక్రొత్త కళాభిరుచుల్ని చూపడంలో 'ప్రోగ్రెసివ్ డైరెక్టరు' అని పేరుపొందిన ఎస్. సౌందరరాజన్‌గారు యీ చిత్రంయొక్క దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి మొదటివారంలో యీచిత్రం తెలుగుదేశ ముఖ్య కేంద్రాలలో ప్రేక్షకులను సందర్శిస్తుంది.

(బులెటిన్ No 1)

నెల్లూరు డి. ము. కోర్టులో

అసలు నెం 129/37

పువ్వాడ వెంకట సుబ్బయ్య వగైరాలు వాదులు
శ్రీ అల్లంపాటి వెంచలు నారసింహ్వారెడ్డి ప్రతివాది

యీ నెంబరున ఒకటో వాది చనిపోయినందున అతని వారసులను యీ నెంబరున 2.3.4 వాదులుగాచేర్పించమని నె Ea 740/43 నుతున్న ప్రతివాదిని మేజరుగా అంగీకరించమని Ea 958/1943 నువ పిటిషను దాఖలుచేయబడి నోటీసు నిమిత్తం తే 5-1-44 దికి వాయిదా వేయబడియున్నది. గనుక యిందు విషయము ప్రతివాదికిగల ఆక్షేపణలను కోర్టులో సదరు వాయిదాకు 10 లకు హాజరై తెల్పుకొనవలసినది. లేని ఎడల ప్రతివాదిని యక్స్‌పార్టి చేయబడును.

నెల్లూరు 15-12-43 } కొండూరు శ్రీనివాసమూర్తి బి. ఎ. బి. యల్, వాది ప్లీడరు.

కనిగిరి డి. ము. కోర్టులో

Os No- 491 of 40

వేపరపల్లి సుబ్బారెడ్డి - డిక్రీహోల్డరు

Vs

వాకా సోమిరెడ్డి వగైరాలు - జడ్జిమెంటు డెటర్లు

యీ నెంబరు డిక్రీ హోల్డరు మీవలన పొందబడినటువంటి డిక్రీనిబట్టి అమలుకుగాను వారంటు దరఖాస్తు దాఖలుచేసినందుకు మీ ఆక్షేపణ నిమిత్తం తే 20-12-43 దికి వాయిదా వేయబడియున్నది. గనుక యిందు విషయమయి మీకేమయిన ఆక్షేపణ యున్న యెడల వాయిదా రోజున పగలు 11 మంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెల్పుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(Sd). పి. వెంకటప్పయ్య
డి. హో. త. వకీలు.

గూడూరు

పిచ్చివానికి పెండ్లా? సంతానం:—ఒక పిచ్చివాడు యీవూరి వీధుల్లో తిరుగుతుండేది. ఒక్కొక్కప్పుడు అంగడి మెలలోగూడ తిరిగేది. ఇటీవలం ఆమెను "నంతింతై కనుపించుతై" కనిపిస్తుంటే జల్లనుకున్నారు. ఇల్లా ఇద్దిలా? చక్కని అందమైన గన్నది. అతినను మిషనరీలు స్వీకరించారు. "పరంపర్యంతు గోత్రానాం పిల్లమ్మ పుత్రీనాం" అని మంత్రోచ్చరణచేసి ఆబిడ్డకు "దండ్రకా" అని పేరుపెట్టారు. తల్లేమో పిచ్చిదిగానే తిరుగుతున్నది. బిడ్డేమో రాకోవదారంగా పెరుగుతున్నది. అభినవ ప్రాప్త అని ప్రఖ్యాతిగన్న గూడూరులో యీ పిచ్చివాళ్లకి సంతాన ప్రాప్తికలిగించిన మనిషెవరో తెలియదంటే—ఒ. వి.

ధరలు తగ్గించినామని
ఇంతకు ముందే
ప్రకటించి యున్నాము!!

మావద్ద కొని లాభం,
తృప్తి, పొందిన విషయం
మా కు
తెలియజేయక పోయినా

మీ స్నేహితులకు
తప్పకా
నచ్చజెప్పి వుంటారని
మా నమ్మకం.


ఇదే పదివేలు మాకు :

భారతీ మార్టు

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

తెలుగు చిత్రకళామతల్లికి కళావిలసితమగు ఒక అపూర్వకానుక

దర్శకుడు :
ఎస్. సౌందరరాజన్
*
మాటలు, పాటలు :
సముద్రాల రాఘవాచారి
*
స్టూడియో :
న్యూ టోన్
*
తారాగణం : * నాగయ్య * నారాయణరావు
* కమలాకోట్నీస్ * ఋష్యేంద్రమణి
* లంక సత్యం



"చెట్టులెక్కగలవా నరహరి—పుట్టలెక్కగలవా
చెట్టులెక్కగలనే భామా— పుట్టలెక్కగలనే"-

—అనే యీ జానపద సమ్మోహనగీతం మనచెవుల్లో యీనాటికీ గింగురుమంటూంటుంది.

ఆ చెంచుపడుచు—
ఆ నరవేషధారి నారాయణుడు—

ఈ ప్రణయగీతికను పాడి ప్రకృతికి ఆటపట్టయిన ఆ రంగభూముల్లో ప్రేమసయ్యాటలాడారు. ఆ అతన్ని ఆ అమ్మాయి వైపువాళ్లు, ఆ అమ్మాయిపై వవాళ్లు హర్షిస్తారా అనేదే ప్రశ్న—
*
అహోబల నారసింహుని ప్రణయలీలను చూపెట్టే మనోహర కథావస్తువే—

తమిళనాడు టాకీస్ వారి
చెంచులక్ష్మి
దర్శకుడు—ఎస్. సౌందరరాజన్

త్వరలో
విడుదల

యుద్ధం

—వి. యస్. వెంకటనారాయణ.
బి. ఎ. బి. ఇ.డి.

రషియా

రషియాలోయుద్ధం కియవ్‌ప్రాంతంలో తీవ్రంగా సాగుతున్నది. జర్మనీ తనకుగల సర్వసైన్యాలను పుంజీభూతంచేసి రషియాలో యుద్ధాన్ని నడిపిస్తున్నది. అయినా రషియన్లు శాయశక్తులా పనిచేసి జర్మనులదాటిని ఆపుతూ ముందుకుసాగుతూన్నారు.

ఇటలీ

ఇటలీలో ఏడ్రియాటిక్ సముద్రతీరంనుంచి పడమటి వైపుగా 8 వేల అడుగుల ఎత్తునవుండే మారియల్ పర్వతాలవరకూ వున్న హద్దులో జర్మనుసైన్యాలు కేంద్రీకరింపబడివున్నవి. బ్రిటిషువారి అష్టమసేన ఈ హద్దుగా పోయేందుకే ఆర్టోనాగార్డియాగ్రిలీ మార్గానికి సమీపించిఉన్నది. యుద్ధం తీవ్రంగా సాగుతూంది. హోరాహోరీ పోరాటం లేనిదే జర్మనులను తరుముటం వీలుగాకుండా ఉంది. ఈరంగంలో జర్మనులు 15 మైళ్లవరకూ 3 సైనిక దళాలను ఉంచినారు. తూర్పున ఏడ్రియాటిక్ తీరమునుంచి గార్డియా గ్రీలీవరకూ సేనలు వ్యాపించిఉన్నవి. ఇవి కాకుండా తూర్పునవుండే పర్వతాలలో ఆల్పైన్ సేనలను కేంద్రీకరణం చేసిఉంది. కాబట్టి ముందుకు సాగడానికి బ్రిటిష్ అష్టమసైన్యం కొంత శ్రమ పడవలసివుంది.

పసిఫిక్ రంగం

న్యూగినీద్వీపాలలో జరిగే ఎడతెగని చిన్ని పోరాటాలు తప్పితే ఎక్కడా జపానువారి ఉద్ధతిగాని, అమెరికా సంయుక్తరాజ్యాల ఒత్తిడిగాని కనబడటంలేదు. ఈ మూకీభావాన్నిచూచే ఆస్ట్రేలియా ప్రధానమంత్రి కర్టిన్ ఇట్లన్నారు. "జపానుతో యుద్ధం యూరోప్ యుద్ధానంతరంగా అనుకోవడం చాలా అపాయకరం. జపానును అంత సులభంగా కొట్టివేయడం అసంభవం." కాని అమెరికా నావికాంగ కార్యదర్శి కల్నల్ నాక్స్ చెప్పడంలో ప్రస్తుతం సంయుక్తదేశాలు జపానువాళ్లపైకి పెర్ల్ హార్బర్‌నుంచీ, సాలోమాన్‌ద్వీపాలనుంచీ, అల్యూషియన్ ద్వీపాలనుంచీ, బర్మానుంచీ, హిందూదేశంనుంచి, దక్షిణఇండియాదీవులనుంచీ, చీనానుంచీ, ఒకికే వాళ్ల పంతం పట్టి సముద్రాల్ని అదుపులో ఉంచుకొనడానికి సర్వసిద్ధులై ఉన్నారని అన్నారు. మార్షల్ ద్వీపాలను అమెరికావారి క్యారియర్లు ముట్టడించి కొంతనష్టాన్ని కల్గించినవి. ఈమార్షల్‌ద్వీపాలు పెరల్‌హార్బర్‌కు 2 వేల మైళ్ల దూరంలోఉన్నవి. ఇవి జపానువారికి గతయుద్ధంలో మాండేటరీ (కర్రపెత్తనం) దేశాలుగా ఇవ్వబడియుండినవి.

రాజకీయ రంగంలో

టెహరాన్ సమావేశం

సంయుక్తరాజ్యాల నాయకులు అమెరికావారి రూజ్వెల్టు, బ్రిటిష్‌వారి చర్చిల్, రషియావారి స్టాలిన్ ఇరాన్‌లోని టెహరాన్‌లో డిసెంబరు 1 తేదీనాడు కలుసుకొని యూరప్‌లో రషియావారు కోరే రెండవయుద్ధరంగాన్ని ఏర్పాటుచేయడానికిన్ని, జర్మనీపై అన్నిరంగాలలోనూ నిరంతరంగా ఘోరంగా యుద్ధం సాగించి మటుమాయం చేయడానికిన్ని, అన్నిదేశాలవారికి (ఆసియావాసులకుకూడా) స్వాతంత్ర్యాలను ఇవ్వడానికి పూనుకొన్నట్టు ప్రకటించారు. దీనిప్రకారంచూస్తే బహుశా ఇప్పుడుచేసే దాడులేకాకుండా, ఇంగ్లీషుచానల్‌వైపు పశ్చిమ ఫ్రెంచితీరాలలో దిగి జర్మనులను ముట్టడించడమున్నూ, బాల్కన్‌దేశాలగుండా ఏడ్రియాటిక్ సముద్రమార్గంలో జర్మనీపై ఒత్తిడి చేయడమున్నూ జరుగవచ్చు.

టర్కీ వైఖరి

ఈసందర్భంలో టర్కీవైఖరి మనవారి సంయుక్తరాజ్యాల వైపునే మొగ్గిఉంది. కైరోలో డిసెంబరు 4 తేదీ జరిగిన సమావేశంలో చర్చిల్-రూజ్వెల్టులు టర్కిష్ రాయబారులతో ఈవిషయం చర్చించినట్లు తెలియుచున్నది. ఈ సమావేశంలో టర్కీ యింకా ప్రముఖంగా సంయుక్తరాజ్యాలకు తోడ్పడే పరిస్థితిన్నీ, యుద్ధానంతరం బాల్కన్ ప్రదేశంలోనూ తూర్పు ప్రదేశంలోను తనకుగల స్థానమున్నూ చర్చింపబడినట్లుతెలుస్తూంది. టర్కీపత్రిక ఉలుస్‌లో టర్కీ ఇంక నిర్లిప్తముగా (తాటస్థ్యముగా) ఉండదనిన్నీ యుద్ధంలో పాల్గొనవచ్చుననిన్నీ వ్రాసింది. అట్లయితే జర్మనీకి గొప్ప దెబ్బఅన్నమాటే. ప్రస్తుతం జర్మనీని డార్డనెల్స్ జలసంధికి 100 మైళ్ల పడమరలో టర్కీ అడ్డగిస్తూ నిలిచిఉంది. జర్మనీ కూడా టర్కీ హద్దులో సేనలను పెట్టింది.

రషియా - జెకోస్లోవేకియా ఒడంబడిక

ఇవి అన్నీ ఇట్లుండగా యుద్ధానంతరం ఏర్పడే యూరోప్‌లో తన స్థితిగతులు కాపాడుకోడానికి రషియావారు జెకోస్లోవేకియా ప్రతినిధి డాక్టర్ బెనెష్‌తో ఒక ఒడంబడికను చేసుకొన్నారు. దాని ప్రకారం జర్మను నిరంకుశత్వం రూపుమాపడం, ఒకరొకరికి సహాయంచేయుడం ఒకరి రాజకీయంలో మరొకరు ప్రవేశింపకుండడం ఏర్పడుతూంది. ప్రస్తుతం జర్మనీకి వ్యతిరేకంగా ఉండేవాళ్లందరూ దీనిలో చేరవచ్చునని ఆహ్వానంగూడా ఈ ఒడంబడిక అనుబంధంలో ఉంది. ఇది డిశెంబరు 12 తేదీమాట. మ్యూనిక్ సంధిసమయంలో ఇతర ప్రజాస్వామిక దేశాలు జర్మనీతో సర్దుబాటు చేస్తూంటేకూడా జెకోస్లోవేకియాకు అండగా నిలిచింది రషియాయే. ఈ ఒడంబడికవల్ల యూరోపులో తనకు వ్యతిరేకంగా ఏవైనా ఏర్పాట్లు జరుగకుండా చూడడం స్టాలిన్ లక్ష్యం. పోలండువారినికూడా తనలో చేర్చుకోవడానికి ఇందులో అవకాశంఉంది.



జెమిని
మంగమ్మ
శపథం

నేటినుండి
క్రింది కేంద్రాలలో:

★ నెల్లూరు - వినాయక
★ బెజవాడ - మారుతి సినిమా
★ రాజమండ్రి - కృష్ణాపిక్చరుపేలెస్
★ కాకినాడ - మెజెస్టిక్
★ మచిలీపట్నం - మినర్వా
★ గుంటూరు - జూపిటర్



జెమినీవారి చూడదగిన చిత్రం

షావుకార్లకుల కొక సందేశము

❋

మేలు మట్టం రకముల పీల్ల పేకీలు వలయువారు దొరకు ధర వివరము లకు సాంపిద్పుడు :—

కావలి బ్రదర్సు, గూడూరు.

6¼% నూటికి 6¼ వంతు - కొన్నసొమ్ముకు కమీషనాయిస్తాము. 6¼%

యీవారమే: సిల్కురకాలన్నీ మావద్ద లభించును.

కోహినూరుస్టోర్సు

సిల్కు పేలెస్

ట్రంకురోడ్డు :: :: :: :: :: నెల్లూరు.

Printer, Publisher & Editor N. V. RAMA NAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St., Nellore (S. I.)